సమావేశానికి వెళ్లే ముందు సంతకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోలేటి దామోదర్

బీఆర్ఎస్ సమావేశంలో మనోళ్లు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు హాజరయ్యారు.

పనికి తగ్గ కూలీ ఇవ్వాల్సిందే

ఎలిగేడులో ఉపాధి కూలీల ధర్నా

ఎలిగేడు, ఫిబ్రవరి 19: ఉపాధి కూలీలు కన్నెర్రజేశారు. పనికి తగ్గ కూలీ డబ్బులు చెల్లించాలని బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ మండువేసవిలో కష్టపడి పని చేస్తుంటే కొలతలు తేడా చూపుతూ తక్కువ డబ్బులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేసుకుంటేనే బతికే తమ పొట్టకొట్టడని వాపోయారు. ఎంపీడీవో భాస్కర్ రావు వారి వద్దకు వచ్చి ఆందోళన వద్దని, కూలీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పని ప్రదేశానికి వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిశీలించి కొలతల ప్రకారం డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కూలీలు ఆందోళన విరమించారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన ఉపాధిహామీ కూలీలు

వ్యాపారులను కన్నీళ్లు పెట్టించడమే అభివృద్ధా?

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశికహరి

గోదావరిఖని, ఫిబ్రవరి 19 : పట్టణంలోని వ్యాపార కూడళ్లను కూల్చుతూ వ్యాపారులను కన్నీళ్లు పెట్టించడమే అభివృద్ధా? అంటూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి విమర్శించారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గనుల్లో కార్మికుల సంఖ్య తగ్గుతున్న క్రమంలో పట్టణంలో అభివృద్ధి పేరిట రోడ్లను వెడల్పు చేస్తామని కూల్చివేలు చేస్తూ ఎమ్మెల్యే ఆనందం పొందుతున్నట్లు విమర్శించారు. వ్యాపారులకు సమయం ఇవ్వకుండా సీజన్ సమయంలో వారి కట్టడాలను కూల్చడంతో తీవ్రనష్టం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అవినీతిని నిర్మూలిస్తామని పేర్కొన్న ఎమ్మెల్యే కేవలం డబ్బులు సంపాదించుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆరోపించారు. గతంలో కేటీఆర్ మంత్రిగా రామగుండం కార్పొరేషన్‌కు ఇచ్చిన రూ. 100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, 16 నెలలు గడిచినా ఎలాంటి అభివృద్ధి సాధించలేదన్నారు. అలాగే ఎమ్మెల్యే తన సొంత రామగుండంకు కూడా తట్టెడు మట్టి పోసిన పాపానా పోలేదన్నారు. పట్టణంలోని అనిన చోట్ల కూల్చివేతలు చేపడుతూ అభివృద్ధి చేపుడుతున్నట్లు పేర్కొనండం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రజాభిప్రాయ మేరకు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, మాజీ కార్పొరేటర్ బక్కి రాజకుమారి కిషన్, నాయకులు జోసఫ్, పాలకుర్తి మండల మాజీ కో అప్షన్ సభ్యుడు సర్వర్ పాష, నాయకులు రాంబాబు, వెంకటేశ్, జాగృతి నాయకులు హరీశ్, మున్న, సమ్మెట స్వప్న, కుమార్, వెంకటేశ్, గంగాప్రసాద్, రాజు, కల్యాణ్, శ్రీనివాస్, రాజు, రాహుల్, నరేశ్, రణధీర్, తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కౌశికహరి

ఆర్థిక సాయం..

రెండు కిడ్నిలు చెడిపోయి డయాలసిస్‌పై ఉన్న ప్రెస్‌క్లబ్ బాయ్ దస్తగిరికి బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి అండగా నిలిచి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. దస్తగిరికి అండగా ఉంటామన్నారు.

ఆర్టీవో కార్యాలయం తనిఖీ

పెద్దపల్లి, ఫిబ్రవరి19 : పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయాన్ని జిల్లా ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ మంథని సురేశ్ బుధవారం పరిశీలించారు. ఆర్టీవో రంగారావు, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, స్టాఫ్‌తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆర్టీవో కార్యాలయ భవన నిర్మాణానికి 7 ఎకరాల స్థలం కేటాయించాలని ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా సురేశ్ తెలిపారు. శ్రావణ్, నాగరాజు సందీప్ ఉన్నారు.

సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

ముత్తారం, ఫిబ్రవరి 19 : గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురవ్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంథని డీఎల్‌పీవో కే సతీష్ కుమార్ సూచించారు. మండలంలోని కేశనపల్లి గ్రామ పంచాయతీని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ నెల 25లోపు వందశాతం పన్నులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ గ్రామంలో జరిగే చెత్త సేకరణపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం పనులు చేయాలని సూచించారు. హెల్త్ సబ్ సెంటర్ సందర్శించి, ప్రజల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. అదేవిధంగా నర్సరీ, శ్మశాన వాటిక సందర్శించి, సూచనలు చేశారు. గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్డును సందర్శించి, ఉపయోగంలోకి తీసుకు రావాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సతీశ్

స్కూల్‌కు పేరు తీసుకురావాలి

గోదావరిఖని, ఫిబ్రవరి 19 : విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని సింగరేణి ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్ సూచించారు. స్థానిక సెక్టర్ 2 సింగరేణి ఉన్నత పాటశాల 49వ వార్షికోత్సవ వేడుకలకు మంగళవారం పాఠశాలకు హాజరైన అనిత లలిత్‌కుమార్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించడంతో ఆర్జీ-1 యాజమాన్యం అందుబాటులో ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు వేదికపై చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అరించాయి. సింగరేణి కార్పొరేట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్రీనివాస్, డీజీఎం, పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌బాబు, శ్రీదేవి, శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వర్ణలత, రాధిక, శ్రీలత, సుజాత, శశికళ, హెప్సిబా, కుమారస్వామి, శ్రీనివాస్, పూర్ణ చందర్, రేష్మ ఉన్నారు.

హామీల అమలుపై ఉద్యమకారుల పోస్టు లేఖలు

గోదావరిఖని, ఫిబ్రవరి 19 : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఉద్యమకారులు పోస్టుకార్డులతో లేఖలు అందజేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, రూ. 25 వేల పెన్షన్, హెల్త్‌కార్డులు, ఉద్యమంలో కేసునమోదు జరిగిన ఉద్యమకారుడికి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని వారు పోస్టుకార్డులో పేర్కొన్నారు. ఉద్యమ ఫోరం నాయకులు అనుముల కళావతి, కనుకుంట్ల రమేశ్, ఈదునూరి నర్సింగ్, కోరె శంకర్, శంకర్, సీత, కర్రావుల ఓదెలు, దిగువ యాదగిరి, జనగామస్వామి, మల్లేశం బండారి శ్రీనివాస్, సాయికుమార్ ఉన్నారు.

సింగరేణి మారుపేర్ల బాధితుల నిరసన

గోదావరిఖని, ఫిబ్రవరి 19 : సింగరేణి మారు పేర్ల బాధితులు తమ సమస్యల పరిస్కారం కోసం బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సింగరేణిలో మారుపేర్ల, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను యాజమాన్యం పరిష్కారించాలన్నారు. సమస్య పరిష్కారం కోసం ఇటీవల గోలేటి నుంచి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వరకు పోరుయాత్రతో శాంతియుతంగా పాదయాత్ర చెపట్టిన సరిగ్గా స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కారించాలని, లేకుంటే నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పిల్లల వైద్యులను నియమించాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని, ఫిబ్రవరి 19: సింగరేణి ఏరియా దవాఖానలో పిల్లల వైద్యులను నియమించాలని టీబీజీకేఎస్ నాయకులు బుధవారం దవాఖాన ఉన్నతాధికారికి వినతిపత్రం అందజేశారు. ప్రధాన ఏరియా దవాఖానకు ఉద్యోగుల పిల్లల ఆనారోగ్యంతో దవాఖానకు విచ్చేయగా పీడియాట్రిక్ పిల్లల వైద్యులు లేకపోవడంతో బాధాకరమన్నారు. ఇద్దరు పిల్లల వైద్యులు అందుబాటులో వైద్యసేవలు అందించాల్సి ఉండగా, ఒక్క వైద్యుడు లేకపోవడంలో శోచనీయమన్నారు. వెంటనే దవాఖానకు పిల్లల వైద్యులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్, చెల్పూరి సతీశ దూట శేషగిరి, కొండ అంజయ్య, సీహెచ్ శ్రీనివాస్, జనగామ మల్లేశ్, జోసఫ్, సాయి కృష్ణ, రవీందర్, మహేందర్‌రెడ్డి, మురళి ఉన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి సింగరేణి రిటైర్డు కార్మికుడి మృతి

మంథని, ఫిబ్రవరి 19 : ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రమాదవశాత్తు పడి సింగరేణి రిటైర్డు కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం జరిగింది. ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీకి చెందిన తిప్పని శంకరయ్య (80) వృద్ధుడు సింగరేణిలో కార్మికుడిగా పని చేసి, రిటైర్డ్ అయ్యాడు. ఈ నెల 5న సొంత గ్రామమైన ఓదెలకు వెళ్తానని భార్య మల్లమ్మకు చెప్పి వెళ్లిన ఆయన ఓదెలకు చేరుకోక పోవడం, ఫోన్ చేయక పోవడంతో ఈ నెల 6న శంకరయ్య కుమారుడు తిప్పని లక్ష్మణ్ శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బుధవారం ఉదయం పోచమ్మవాడలోని గురుకుల పాఠశాల వెనుకాల ఉన్న ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం ఉందని, స్థానికులు వందకు ఫోన్ చేసి, సమాచారం అందజేశారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. శ్రీరాంపూర్‌లో మిస్సింగ్ కేసు నమోదు కాగా, శంకరయ్య బంధువులను మంథనికి పిలిపించడంతో వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి, శంకరయ్య గుర్తించారు. అయితే మండలంలోని ధర్మారంలో బంధువులు ఉండడంతో అక్కడి వెళ్లి మద్యం తాగి తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడి మృతి చెందినట్లు కుమారుడు తెలిపాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ రాచకొండ అనిల్ కుమార్, S/o. శ్రీనివాస్, Age 29, Occ: బిజినెస్, H.No. 9-43/2A, కమాన్‌పూర్ గ్రా, కమాన్‌పూర్ మం॥, పెద్దపల్లి జిల్లా, కమాన్‌పూర్ రెవెన్యూ గ్రామము (కోడ్ నెం. 2008015) యందలి RCC కప్పు మరియు ACC షీట్స్ కప్పు నిర్మాణతో గల ఇల్లు నెం. 9-43/C, విస్తీర్ణము 88.00 చదరపు గజములు, సరియగు 73.57 చదరపు మీటర్ల గల స్థలములో (26) సం॥ల క్రితం నిర్మించబడిన నిర్మాణతో గల గ్రామకంఠం యందలి ఇంటికి ప్లాను జతపరిచిన ప్రకారం హద్దులు: లో కల ఈ హద్దులు.

తూర్పు: దారి
పడమర: పొన్నం సంపత్ గారి ఖాళీ స్థలము
ఉత్తరం: రాచకొండ భాస్కర్ గారి ఇల్లు
దక్షిణం: రాచకొండ నర్సమ్మ గారి ఇల్లు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాన్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వనితాపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOST

★ Rangu Mysaiah S/o. Rangu Chennaiah, H.No. 1-5/4, Cheerlavancha, Vemulawada mandal, Rajanna Sircilla Dist. My Passport No. V6985187 Lost by travelling If any body found please Cell. 6300566234.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

28న చలో ఢిల్లీకి తరలిరావాలి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 19: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ఈ నెల 28న తలపెట్టిన ఛలో ఢిల్లీ మహా ప్రదర్శనకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని సీపీఐఎంఎల్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఛలో న్యూఢిల్లీ కరపత్రంను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేఃవ, గుమ్మడి వెంకన్న, వైకుంఠం, మార్త రాములు, చంద్రయ్య, తీగుట్ల రాములు, తూళ్ల శంకర్, రాయమల్లు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కాంట్రాక్ట్ డ్రైవర్ మృతి

రామగిరి ఫిబ్రవరి 19 : ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2లో ఓబీ పనులు నిర్వహించే సీ-5 కంపెనీలో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా పని చస్తున్న లద్నాపూర్ గ్రామానికి చెందిన డేగ నరేశ్ ఇటీవల పురుగుల మం దు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, కరీనం నగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నరేశ్ ఈ నెల 12న ఆన్ డ్యూటీలో బలవన్మారణానికి పాల్పడగా, తోటి కార్మికులు గమనించి, అధికారులకు సమాచారం అందించడంతో హుటా హుటిన ఆయనను దవాఖానకు తరలించారు. వారం రోజుల పాటు మృత్యు వుతో పోరాడి మృతి చెందిన ట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కార్మికులు కంపెనీ యాజమాన్యంతో డిమాండ్ చేశారు.

శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 19 : రామగుండం నగరపాలక సంస్థ 39వ డివిజన్ గౌతమినగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి ఏటా ఆయన జయంతి జరుపుకునేందుకు గౌతమినగర్‌లో విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు సోమారపు లావణ్య అరుణ్, కాసిపేట శివాజీ, పెద్దపల్లి రవీందర్, కిషన్ రావు, అశోక్, నవీన్, స్వామి, స్వరూప్, సునీల్, పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీకి రంగం సిద్ధం

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 19 : మండలంలోని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 15 విడుత సామాజిక తనిఖీలో భాగంగా పెద్దపల్లికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఆడిట్ బృందంతో సంబంధిత అధికారులు బుధవారం సమావేశమయ్యారు. సామాజిక తనిఖీలో తీసుకోవాల్సిన పనుల వివరాలు, కొలతలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి అబుడ్స్‌మెన్ శరత్‌కుమార్, ఎంపీవో ఎండీ ఫయాజ్, ఏపీవో రమేశ్ బాబు, స్టేట్ రీసోర్స్ పర్సన్ దేవేందర్, జేఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్‌లు వెంకటేశ్, దివ్య, సురేశ్, కంప్యూటర్ ఆపరేటర్ సుజాత, డిఆర్‌పిఎస్ కిశోర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దపల్లికి 'కలామ్ స్ఫూర్తి బస్సు యాత్ర'

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 19 : మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'కలామ్ స్ఫూర్తి బస్సు యాత్ర' (సంచార ప్రయోగశాల) బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చినట్లు డీఈవో మాధవి తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలుర, బాలికల పాఠశాలలతో పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను సంచార ప్రయోగశాలను సందర్శించారు. దీనిలో లాట్, ఏఐ, త్రిడీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం రాంచంద్రం, జిల్లా సైన్స్ అధికారి బీ రవినందన్ రావు, కరుణశ్రీ, కృష్ణాకర్, ఫ్లో బస్సు వ్యవస్థాపకుడు మధులాశ్ బాబు, సభ్యులు ఎన్ అజయ్‌రెడ్డి, దిలీప్‌కుమార్, సాయి సుబ్రమణ్యం, రోహిత్ జలగం, రమేశ్ పాల్గొన్నారు.

ఓసీపీ-1ని సందర్శించిన డీఎంఎస్

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 19 : సింగరేణి సంస్థ ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1 ప్రాజెక్టును డీఎంఎస్ మెకానిక్ సుధీర్‌జీబైసారే సందర్శించారు. ప్రాజెక్టుకు చేరుకున్న ఆయనను అధికారులు శాలువాతో సన్మానించారు. ప్రాజెక్టు అధికారి జే రాజశేఖర్‌తో కలిసి ఓబీ పనులు జరుగుతున్న పని స్థలాలోకి వెళ్లి యంత్రాల పని తీరును పరిశీలించారు. ఓసీపీ-1 విస్తరణ కోసం యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను విస్తరణ మ్యాప్ ద్వారా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏరియా ఇంజినీర్ వైవీ శేఖర్‌బాబు, సేఫ్టి అధికారి రామ్మోహన్, మేనేజర్ ఉదయ్‌హరిజన్, ఇంజినీర్ ఉదయ్ భాస్కర్ ఉన్నారు.

డీఎంఎస్‌ని సన్మానిస్తున్న అధికారులు

అభివృద్ధి పనుల పరిశీలించిన కలెక్టర్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 19 : రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ బుధవారం పరిశీలించారు. నగరంలోని 42,48,50 డివిజన్ల పరిధిలోని లక్ష్మీనగర్, కల్యాణ్‌నగర్‌లో పురోగతిలో ఉన్న రోడ్ల వెడల్పు, సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నీటి సరఫరా పైపులైన్లు, నల్లా కనెక్షన్ పనులను పరిశీలించారు. అలాగే 6,7 డివిజన్లలోని ఐబీ కాలనీ, సప్తగిరి కాలనీ, పవర్‌హౌస్ కాలనీలో చేస్తున్న వరద కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మెప్మా ఆర్‌పీలతో నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన ప్రాధాన్యత వివరించారు. డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, సునీల్ రాథోడ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మధుకర్, మెప్మా టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ మౌనిక, ఎంఈఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సీవో పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

పెద్దపల్లి, ఫిబ్రవరి 19 : రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపారని, జిల్లా విద్యార్థులను బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. ఈ నెల 16న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో పెద్దపల్లి విద్యార్థులు ప్రతిభ చూపారని కరాటే మాస్టర్ ఎం రాజేశం తెలిపారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ 2025 పోటీలకు 12 జిల్లాల నుంచి 1000 మందికిపైగా విద్యార్థులు వచ్చి పోటీల్లో పాల్గొనగా, గోదావరిఖనికు చెందిన 20 మంది విద్యార్థులు వివిధ కేటగిరీలలో 10 బంగారు పతకాలు, 3 వెండి పతకాలు సాధించారని తెలిపారు. ఈ మేరకు శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. డీఈవో డీ మాధవి, కరాటే కుంగ్ ఫూ మాస్టర్ రాజేశం పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శ

జూలపల్లి, ఫిబ్రవరి 19 : తేలుకుంటలో మాజీ సర్పంచ్ సొల్లు పద్మాశ్యాం దంపతులను బుధవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు కలిసి పరామర్శించారు. వారి కుమారుడు కౌశిక్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ కోలుకున్నాడు. ఈ క్రమంలో వారికి మనోధైర్యం నింపి భరోసా కల్పించారు. మాజీ సర్పంచ్ గొడిశెల రవి, పార్టీ నాయకులు కత్తెర్ల శ్రీనివాస్, చొప్పరి శేఖర్, చిగురు రవీందర్‌రెడ్డి, చొప్పరి నర్సింగం, మడ్డి శ్రీనివాస్, నల్లాల స్వామి, నేవూరి మల్లేశం, పిల్లి భూమయ్య, బొడ్డుల కైలాసం, బొడ్డుపల్లి లక్ష్మణ్, కోడూరి రాము, కాల్వ రవి, బిస్మిల్లా, మాచర్ల విద్యాసాగర్, కల్వల కుమార్, దాసం శ్రీనివాస్, పెరుమండ్ల ఆంజనేయులు, ఎల్లంకి రాజు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ

రామగిరి, ఫిబ్రవరి 19 : మండలంలోని కల్వచర్లలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ, రేకుర్తి కంటి దవాఖాన సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా 48 మందికి ఆపరేషన్ చేసి, ఉచిత బస్ రవాణా కల్పించి, బుధవారం కల్వచర్ల గ్రామానికి తీసుకువచ్చారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, డా. శరణ్య మారుతి యాదవ్ వారిని పలకరిస్తూ ఆపరేషన్ జరిగిన విధానాన్ని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ చేసుకున్న వారికి ఆదర్శ ఎడ్యుకేషన్ సొసైటీ వృద్ధాశ్రమం ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్ బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఉచిత కంటి ఆపరేషన్లు చేయించిన లయన్స్ క్లబ్ సభ్యులకు, రేకుర్తి దవాఖాన చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నిషియన్ ప్రభాకర్, క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాసాచారి, తీగల శ్రీధర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 19 : ఇటీవల జిల్లా కేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పెద్దపల్లి ట్రినిటీ హైస్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ట్రినిటీ విద్యాసంస్థల అకాడమిక్